

గుడ్ 'గుడ్‌న్యూస్!...' అంటూ ప్రవేశించాడు మా శర్మ.

పుస్తకాలు చదువుతున్నవాళ్ళు, పత్రికలు తిరగేస్తున్న వాళ్ళు, ట్రాన్సిస్టర్సు వింటున్నవాళ్ళు అంతా ఒకసారి వాడివైపు చూచారు ఏమిటన్నట్లు ?...

వాడేం పురుకులు పరుగులమీద వచ్చాడేమో, రొప్పుతూ రొజుతూవచ్చి నాపక్కనే బెడ్డింగ్‌మీద కూలబడుతూ మంచినీళ్ళు అన్నట్లు సైగచేశాడు. వెంటనే మా రెడ్డి కూజాలో నీళ్ళు వంచి తెచ్చియిచ్చాడు. గ్లాసులో నీళ్ళన్నీ గటగటా తాగేసి, గ్లాసు రెడ్డిచేతి కందించి, నావైపుతిరిగి, 'ఒరేయ్ మూర్తీ!... కొంచెం వక్కపొడి అందుకో.' అన్నాడు. నాకు ఒళ్ళు మండిపోయింది. సస్పెన్సు అంటే నాకు తలనొప్పి. ఆ సస్పెన్సును భరించలేకనే పత్రికల్లో సీరియల్సును చదవను. శర్మగాడి యీ వెధవ సస్పెన్సును చూస్తుంటే నాకు పిచ్చికోపం వచ్చి, చేతిలో వెలుగుతున్న సిగరెట్ సూటిగా గురిచూసి వాడిమొహంమీద కొట్టాలనిపించింది. అయితే మావాడు చౌధరి యిలాంటి ఆలస్యం భరించలేడు. దానికి తోడు వాడిదగ్గర ఎప్పుడూ 'వొక్కపొడి స్టాకు వుంటుంది. వాడు పొట్లం విప్పి, యిరవైపైసల వొక్కపొడి మొత్తం వాడిచేతిలో పోసి, యిక చెప్పమన్నట్లు చూశాడు.

శర్మ తీరిగ్గా వొక్కపొడి నములుతూ మరోగ్లాసు మంచినీళ్ళకు సైగచేసి, 'మరే ...మరి...' అంటూ నాన్చుతుంటే నాకు వొళ్ళుమండి,

'యిక అఘోరించవోయి.' అన్నాను పళ్ళు పటపట లాడిస్తూ.

'అసలు కాఫీ యిస్తేనేగానీ పెదవి కూడా విప్పనంతటి 'గుడ్‌న్యూస్'ని ఏదో యీవేళప్పుడు ఫ్లాస్కు పుచ్చుకుని తగలడ లేరులే అని కన్సెషను యిస్తే ఏమిట్రా వెళ్ళు కొరుకుతావ్ ?' అన్నాడు మాశర్మ.

వాడు నాన్చేకొద్దీ మాకు కుతూహలం పెరిగి, యింతదాకా పూరికే వింటున్న మాశాస్త్రి కల్పించుకుని, 'శర్మా!... యింతకీ ఏమిటా గుడ్‌న్యూస్ ?' అని అడిగాడు. మా లాడ్జిలో అందర్లోకి శాస్త్రి కాస్త పెద్దవాడే కాకుండా, కొంచెం రిజర్వుడుగా వుంటాడు. అందుకని మా అందరికీ అతడంటే గౌరవం ఎక్కువ

శాస్త్రి అడిగాడంటే తప్పక చెప్తాడు శర్మ. అందుకని, రవి, రాజా, నేనూ అప్పారావు అంతా ముందుకు జరిగి కూర్చున్నాం.

అప్పటికి రెండోవూరు మంచినీళ్ళు తాగటం పూర్తిచేసి, 'అదేరా...వాడు... మనవాడు...ప్రేమించి పెళ్ళిచేసుకో బోతున్నాడురా...' అన్నాడు; అప్పటికీ వివరాలు చెప్పకుండా.

'మనవాడంటే ?... సురేఖను ప్రేమిస్తున్న సుబ్బారావా ?... శశిరేఖను లవ్వాడుతున్న సతీషా ?... విద్యుల్లతతో ప్రేమాయణం సాగిస్తున్న వీర్రాజా ?...మనవాళ్ళు బోలెడుమంది వుండిరి...ఎవరో వివరంగా ఏడవకపోతే ఎట్లారా?' అని కోప్పడ్డాడు రవి.

'అబ్బే వాళ్ళెవరూ కారురా...సూర్యం... మన సూర్యంగాడురా ... హాకీ సూర్యం.' అన్నాడు శర్మ...

'ఆఁ !...' అన్నాం మేమంతా నోళ్ళు వెళ్ళబెట్టి, ఎవ్వరికీ నమ్మ శక్యంకాని వార్త యిది ! అలాగే ఒకక్షణం గడిచిన తర్వాత ...

'ఒరేయ్ మూర్తీ! వాణ్ని గిచ్చిమాడు... వాడేం నిద్రపోతున్నాడో మెళుకువతో వున్నాడో?...' అన్నాడు గాభరాగా రాజా.

'ఒరేయ్ శర్మా ! ... మా అందరిలోకీ నువ్వు మంచివాడివనుకుంటిమి కదరా ...యీ బాటిల్ అలవాటు ఎప్పుడు చేసుకొన్నావురా ...ఒరేయ్ ఎందుకన్నా మంచిది ఆబక్కెట్టు నీళ్ళు యిట్లాపట్రారా దిమ్మరిద్దాం...' అంటూనే వచ్చి వాడి మూతిదగ్గర మూతి పెట్టి వాసన చూస్తున్నాడు అప్పారావు.

'వీడికి 'సోమ్‌నాంబ్యులిజమ్' వుందని తెలిస్తే...ముందుగానే డాక్టరుకు చూపించే వాళ్ళంగదరా...' అన్నాడు చౌధరి దిగులుగా.

'ఓరి నాయనోయ్ ... జాగ్రత్తగా కని పెట్టి వుండమని, మొన్న మావూరెళ్ళి నప్పుడుకూడా వాళ్ళ నాయన మరీ మరీ చెప్పాడురా...ఇప్పుడు ఏం చెయ్యన్రా?... ఒరేయ్ శ్రీధర్...ఆ రైల్వేగైడుతీసి వాళ్ళూరుకు బండెప్పుడుందో చూడరా ... కనీసం వీడివాడి వెళ్ళన్నా 'కాచ్'వేద్దాం' అన్నాడు ఏడుపుగొంతుతో మా రెడ్డి,

'అది కాదురా...అసలీ కండిషన్‌లో వీణ్ణి తీసుకుని మనమేం పోగలం...ఈమధ్య మన జనరల్ హాస్పిటల్లోకూడా యీ వార్డు పెట్టారట. కాస్త నయంగాన్నంటే ఇప్పుడు వాళ్ళేరు తీసుకెళ్ళచ్చు. అరేయ్ వీర్రాజూ ...అర్జెంటుగా ఒక రిక్షా పిల్చుకురారా...' అన్నాను అప్పుడే లోపల కడుగుపెడుతున్న మా వీర్రాజుతో...

'అవునుగానీ...యీ ఏడుగంటల వేళప్పుడు ఆ గవర్నమెంటు ఆస్పత్రికి తీసుకెళ్తే, ఆ డాక్టర్లు వుంటారో వుండరో... వున్నా ఏ స్థితిలోవుంటారో... అందుకని... ఎందుకైనా మంచిది... సుబ్బారావ్ !... నువ్వెళ్ళి ఓ రెండు డజన్లు నిమ్మకాయలు పట్రా...ఇదుగో సైడొక్కు సైకిల కాదు... రాజుది 'ర్యాలీ' వుంది ... తీసుకెళ్ళు ... సతీషూ !...నువ్వు మన షాపుకెళ్ళి అక్కడున్న మంగల్ని అర్జెంటుగా వెంటబెట్టుకు వచ్చెయ్' అంటూ అప్పుడే వస్తున్న సుబ్బారావునీ, సతీషునీ పురమాయించి అప్పటికే బక్కెట్టు నీళ్ళతో ప్రత్యక్షమైన అప్పారావును, 'కాస్సేపు ఆగు ... ఆ జుట్టు తీయించి, నిమ్మకాయలు మర్దనాచేయించి, ఆనకపోద్దాం నీళ్ళు' అని ఆపి, మావైపు తిరిగి, 'మీదగ్గరెవరిదగ్గరన్నా బెడ్షీంగులు తాళ్ళుంటే పట్టుకు రండి...ఎందుకైనా మంచిది. కాళ్ళూచేతులూ కట్టేద్దాం.' అన్నాడు శాస్త్రి.

శాస్త్రి ఆజ్ఞను నిముషాలమీద అమలు జరపబోతున్న మమ్మల్ని చూచి, 'ఓరి బాబురోయ్ ! నాకు పిచ్చిపట్టలేదురా... అరేయ్ నిజంగానే సూర్యం పెళ్ళాడబోతున్నాడురా...' అంటూ మా చేతుల్లోనుండి గింజుకోసాగాడు శర్మ.

'ఒరేయ్ శర్మా... ఆడపిల్లల నీడపడితే అదిరిపడి పారిపొయ్యే మన సూర్యం, వాళ్ళు ఒక గేటునుండివస్తుంటే యింకో గేటులోంచి జారే మన సూర్యం ... కాలేజిలో 'మిస్ కాలేజి' అని ఎవర్నంటారో... 'జ్యోతిర్లక్ష్మి' అని ఎవరికి పేరో, 'రాకెట్' ఎవరి నిక్‌నేమో తెలియని ఆడద్వేషిని మనందరి చేతా బుష్యశృంగుడనిపించుకున్న సూర్యంగాడు...హాకీగ్రౌండును పెళ్ళాడేసి అక్కడే ముకాంపెట్టేసిన మన సూర్యంగాడు ... లవ్వాడి పెళ్ళాడబోవడమనేది మాతున్న వాళ్ళు నెబ్బారటా?' అన్నాడు రెడ్డి.

'ఇదుగో రెడ్డీ...ఆ పరిస్థితిలో వాడితో మాటలేమిటిసి?...ముందునే చెప్పినట్లు చెయ్యండి.' అని మందలించాడు శాస్త్రి. దాంతో మేమంతా వాణ్ని కదలకుండా పట్టుకుంటే, రెడ్డి అప్పారావు వాళ్ళంతా తాళ్ళేసి కట్టేశారు, శర్మగాడు తిట్టిపోస్తున్నా పట్టించుకోకుండా...

ఈలోపల పాదితోసహా ప్రత్యక్షమయ్యాడు మా ఆస్థానమంగలి. మావాడి స్థితి చూసి కళ్ళంట నీళ్ళుపెట్టి, యిదివరలో తను ఎంతమందికి యీ విధంగా నిమ్మకాయలు మర్దనాచేసి మతితెప్పించాడో చెబుతూనే కత్తి నూరుతున్నాడు. అతనికి చెంబుతో నీళ్ళివ్వడానికి నేను లేచాను. రెడ్డి, సుబ్బారావు తెచ్చిన నిమ్మకాయలు తరుగుతున్నాడు. చౌధరి నీళ్ళగదిలోవున్న స్టూలు తేవడానికి వెళ్ళాడు. ఆ అదనుచూసి మా శర్మ పారిపోడానికి లేచాడు. అయితే వెంటనే మా మిగతా వాళ్ళు పట్టుకుని బలవంతాన కూర్చోపెట్టారు. వెంటనే మా మంగలికి, వాడు ఎన్నాళ్ళనుండో ముచ్చటపడి పెంచుకున్న 'సైడ్‌లాక్స్' లాగేస్తుంటే యింత గుండె నిబ్బరంకల నాకే కళ్ళంట నీళ్ళొచ్చాయి. వాటినిచూసి నేను 'జగత్‌పట్టీలు' అనిపిలస్తుండేవాడిని ! ...

'అయ్యో ! వాళ్ళ నాయన సంబంధాలు కూడా చూస్తున్నాడురా వీడికి. నేను ఆయనకు ఎట్లా మొహం చూపించాలి.' అంటూ వాపోతున్నాడు రెడ్డి.

'ఒరేయ్ మీకందరికీ దణ్ణం పెడతానురా...కావాలంటే సూర్యం వచ్చేదాకా ఆగండిరా. వాడొచ్చాక, వాడు అబద్ధమంటే... మీరు వేపమండలతోకొట్టినా పడతానురా ...ఒరేయ్ ఆర్నెల్లకుగానీ మళ్ళీ యింత జుట్టు పెరగదురా' అని శర్మ ప్రాధేయపడుతుంటే నాకు జాలేసింది. అందుకని, 'శాస్త్రీ !...పోనీ సూర్యంకూడా హాకీనుండి వచ్చే టైమయిందికదా. కాస్సేపు చూద్దామా?' అన్నాను.

'సరే.'నన్నాడు శాస్త్రి...ఈలోపల మా సూర్యంగాడి డొక్కుసైకిల్ వచ్చాడు కావడం, రవి పరుగెత్తుకుంటూవెళ్ళి అడగడం జరిగిపోయింది. దాంతోవాడు వుగ్రనారసింహావతారం ఎత్తి, 'అరేయ్ శర్మిగా! ఎవ్వరితో చెప్పొద్దని చెబితే...నువ్వు వూరు వూరంతా టాంటాంవేస్తావ్రటా?' అంటూ వురిలాగా వాడిమీద లంఘించాడు.

శర్మది అసలే బక్కప్రాణం ... సూర్యమేమో హాకీ కెప్టెను. ఆరడుగుల పొడవు. అందుకని మేమంతా అడ్డుపడి శర్మను సూర్యం చేతిలోంచి విడిపించి యిక వాడి మీద యుద్ధానికి బయలుదేరాం... 'హాట్ !

# పెళ్ళి ప్రెజెంటేషను

మాకు తెలియకుండా, నా సలహాలు, సహాయాలు తీసుకోకుండా యింతపని చేసింది కాక...పాపం వాడిమీదకు పైతావా?' అంటూ చుట్టూ ముట్టి గందరగోళంచేశాం.

ఆ తర్వాత అసలు కథ చెప్పమని మేమంతా గొడవచేస్తే వాడుటూకీగా చెప్పిన కథ యిది...

వాడు హైద్రాబాద్‌లో స్టేటుకు ఆడేటప్పుడు సువర్చల వచ్చిందిట. సువర్చలకు స్పోర్ట్సుమెన్‌ యర్సంటే మహా ఎడ్మిరేషన్‌ట! ...గ్రౌండులో వాడి ఆటచూసి వాడ్ని కంగ్రాట్యులేట్ చెయ్యడానికి వచ్చిందిట. ఆ తర్వాత హైద్రాబాద్‌లో వుంటున్న వాళ్ళ అన్నయ్యగారింటికి 'టీ'కి పిలిపించిందిట. అలా అలా వృద్ధిపొందిన స్నేహం యిప్పుడు యిలా మొగ్గతొడిగిందిట...అదీ వాడు చెప్పింది!...

'ఇంతకూ ఆ సువర్చలెవర్రా?' అన్న నా ప్రశ్నకు మావాళ్ళంతా ఏకగ్రీవంగా ఖస్సుమంటూ లేచారు. 'అరేయ్ ఫూల్! సువర్చల తెలియదూటా. మన కాలేజి మ్యూజిక్ కాంపిటీషన్సులో ఫస్టు ప్రైజు తెచ్చుకున్న మధురగాయని తెలియదంటే నవ్వుతారుగానీ...చిట్టితండ్రీ!... నీ యింగ్నోరెన్సును కాస్సేపు [illegible] పెట్టుకు.' అన్నారు.

'అరేయ్ సూరిగా!...ఆడవాళ్ళ పొడ గిట్టదంటూనే...ఎట్లాంటిపిల్లను కొట్టేశావురా!... భేష్!... పదముందు మా అందరికీ చపాతీ కుర్మా పెట్టించి ఆ తర్వాత పిక్చరు చూపించాలి నువ్వు.' అన్నాడు రెడ్డి.

'ఒరేయ్ సూరీ!... నీ పెళ్ళికాదుగానీ ...కష్టపడి పెంచుకున్న నా సైడ్‌లాక్స్ కాస్తా పోయినయిరా...నాకు కనీసం ఒక స్వీటూ, ఒకహాటన్నా యిప్పించాల్రా?' అన్నాడు శర్మ చెంపలు తడిమి చూసుకుంటూ.

'అసలీదెబ్బతో ఆహిప్పీజుట్టు గూడా గొరిగించి పారెయ్యక ఎప్పుడ్రా ఆసందిచ్చేడికి? ...పది పిచ్చుకలు గూళ్ళు కట్టుకోవచ్చు ఆ జుట్టులో... నిరుపారి! దేస్సోప్పన్న వచ్చి వీడికి 'క్రూకట్' చేసిపో.' అని ఆర్డరు పడేశాడు సూర్యం.

'బంగారంలాంటి నా సైడ్ లాక్స్ పోయ్యాక క్రూకట్ అయితేనేం?...తిరుపతి కట్ అయితేనేం?', అంటూ గొణిగాడు శర్మ.

అప్పటికే 'పోది' అంతా సర్దుకున్న మా మంగలి, 'బాబూ!... రేప్పొద్దున్నే నేవస్తాగానీ...తమరువ్రాతం ఆ పెళ్ళి బాజాలు మాకే దయచేయించండి...మా తమ్ముడు, బావమరిది...అంతా వున్నాం... ఏ సిన్మాపాట కావాలంటే ఆపాట వాయించేస్తాం...తమరు దయుంచాలి...మీ లాడ్జీ కనిపెట్టుకొని వున్నవాళ్ళం...' అంటూ చేతులు కట్టుకు నిలబడ్డాడు...

'పెళ్ళంటే...యీ బాజా భజంత్రీల పెళ్ళికాదు ...మాది...పూలదండల పెళ్ళిలే ...లాభంలేదు.' అని చెప్పి పంపేశాడు సూర్యం.

మేమంతా నోళ్ళు వెళ్ళబెట్టి, 'అదేమిట్రా!?' అన్నాం.

'అంటేలే...' మామూలు పెళ్ళయితే మావాళ్ళకు తెలుస్తుంది వద్దు అన్నది. అందుకని పూలదండలు మార్చుకుందామనుకున్నాంలే...'

'అది కాదు ... పోనీ రిజిష్టరు మారేజి...'

'ఏమోరా...అవేవీవద్దు...' పూలదండలు మార్చుకుందాంచాలు! అంది... 'సరే' అన్నాను. ఈ ఆదివారం కాక వైవచ్చే ఆదివారం సాయంత్రం ఆరుగంటలకు తన ఫ్రెండును తీసుకుని మన లాడ్జికి వస్తానంది ... అరేయ్...మీలో ఎవడన్నా ఒకడు రెండుగులాబీ దండలకు ఆర్డరివ్వండిరా... రేపు నేను గ్రౌండుకు వెళితే మర్చిపోతా నీసంగతి.' అన్నాడు సూర్యం.

ఆ తర్వాత వాడు స్నానం చెయ్యడానికి వెళ్ళిపోయ్యాడు. వాడు వెళ్ళాక శాస్త్రి మమ్మల్నందర్నీ సమావేశపర్చి, 'ఈ సూర్యానికి ఏమీ తెలియదుగాని ... ఎందుకైనా మంచిది... ఆరోజున కనీసం ఒక పెద్ద మనిషి నెవర్నన్నా పిలిచి, ఆయన ఆధ్వర్యంలో యీ శుభకార్యం జరిపించడం ఉత్తమం. కనీసం ఎవిడెన్సుగా వుంటుంది. ఏమంటారు?' అన్నాడు.

శాస్త్రి ఎట్లాగైనా లాయరుగారి బిడ్డ ...అతడి సలహాకు తిరుగేమి వుంటుంది! అయితే ఆ పెద్ద మనిషిగా ఎవర్ని పిలవాలి అనే విషయం దగ్గర మళ్ళీ ఒక్కొక్కళ్ళు ఒక్కొక్క సలహాయిచ్చారు. సమితి ప్రెసిడెంటుగారబ్బాయి సుబ్బారావు స్థానిక జిల్లా పరిషత్ ఛెయిర్మెన్‌ను పిలుద్దామన్నాడు. కాదు కలెక్టరుగానీ, ఆర్. డి. ఓ. గార్నిగానీ పిలుస్తే బాగుంటుందన్నాడు డిప్యూటీ తహసీల్దారుగారి అబ్బాయి రవి. 'ఫిల్ము యాక్టరును పిలుస్తే పోదా?' అన్నాడు లోకల్ ఫిలిం ఫాన్స్ ఎసోసియేషను సెక్రటరీ అప్పారావు. 'పోనీ ప్రిన్స్‌పాల్‌ను పిలిస్తే' అని ఒకడంటే, 'సూర్యం హాకీ ఆడతాడాయె. వాళ్ళ పి. డి.గార్ని పిలిస్తే సరిపోదా?' అని యింకోడన్నాడు.

'ఇక చాల్లే వూరుకోండ'ని అందర్నీ ఒక గదమాయింపు గదమాయించి, 'మనవూళ్ళో లక్ష్మీనారాయణగారున్నారు. ఆయన పెద్ద సంఘసంస్కర్త. ఆయన్ని పిలుద్దామని వుంది...ఏమంటే— ఆయన లాయరు కాబట్టి ఏటొచ్చి ఏటుపోయినా ఏలిటిగేషను వచ్చినా ఆయనే సమర్థించుకుంటాడు' అని నచ్చచెప్పాడు శాస్త్రి.

'సరే'నన్నాం అంతా. ఇక అంతా లేచి వెళ్ళబోతుంటే నేనే అన్నాను.

'అది సరే...మరి... మనం ఏదన్నా ప్రెజంటేషను యివ్వద్దూటరా వాడికి?'

'అవును...నిజమే.. ఏమిద్దాం?' అంటూ ఎదురుప్రశ్నవేశాడు శాస్త్రి.

ఒక్కడు ఫ్లాస్కు అంటే...యింకోడు టేబిల్‌లైటు అని... యింకోడు పుస్తకాలని...మరొకడు వెండిగ్లాసని తలా ఒకటి సూచించారు మా వాళ్ళంతా.

'అరేయ్!...అవన్నీ వాడికి దండగరా... వాడికి యిప్పుడే ఫ్లాస్కు, టేబిల్‌లైటు యిలాంటివన్నీ వున్నయి. అందరూ పిచ్చిగా అవే కొనుక్కువస్తే ఏంచేసుకుంటాడువాడు?... పెళ్ళయ్యాక యిక ప్రెజంటేషన్సు షాపు పెట్టుకోవాలి' అంటూ నేను చెబుతుండగా మా రెడ్డి అడ్డువచ్చి, 'అబ్బ! యిక నీ వుపోద్ఘాతం ఆపి అసలు సంగతి అఘోరించవోయ్' అన్నాడు విసుగ్గా.

'అది కాదు నేచెప్పే విషయం జాగ్రత్తగా వినండి. సూర్యం ప్రేమ వివాహం చేసుకోబోతున్నాడు. ఆ అమ్మాయి ఎవ్వరికీ చెప్పవద్దంది అంటే ఆమె తల్లిదండ్రులు పెళ్ళికి వొప్పుకోరన్నమాట. ఆ పరిస్థితుల్లో సూర్యంగాడి తల్లిదండ్రులు కూడా యీ పెళ్ళికి విముఖులుగా నే

వుంటారు. కాబట్టి...ఏది పెళ్ళయి కాపురం పెట్టుకోవాలంటే సంసారానికి సరిపడే సారెపెట్టే వాళ్ళు ఎవ్వరూ వుండరు. అందు కని యీ బహుమతులన్నీ కాకుండా కొత్త కాపురానికి కావల్సిన సామాన్లు కొంటే బాగుంటుంది' అన్నాను నేను.

నిజానికి నాకు ఎన్నాళ్ళనుండో యీ సరదావుంది. పెళ్ళంటే యిష్టంలేదుగానీ, పెళ్ళిచేసుకునే వాళ్ళకు చక్కగా వుపయోగ పడే వస్తువులు ప్రెజెంట్ చెయ్యడం నాకిష్టం. విదేశాల్లో యిలాగే వధువునూ వరుడ్నీ సంప్రదించి వాళ్ళకు కావల్సినవి కొని పెడ్తారని విన్నప్పటినుండీ నాకలా కోరి కలని సరదా. మా అన్నయ్య పెళ్లికి అలా చేద్దామంటే మా నాన్నగారు తిట్టారు. మా మామయ్య కూతురు పెళ్ళికి స్టీలు సామాను తీసుకెళ్తామంటే, 'స్టీలు సామాను అంటూ యినపబొచ్చెలు చదివిస్తావురా.' అంటూ కోప్పడింది అమ్మ. మా చిన్నప్పటి ఫ్రెండు పెళ్లికి, 'ఏంగావాల్రాలీకు ?' అని వాడ్నే అడిగితే... 'వాళ్ళే అఫీసారిం చాన్. పెళ్లివేళకు తగలడులే చాలు.' అంటూ కోప్పడేసరికి. నాకు ఒళ్ళుమండి నిజంగానే వుత్తచేతుల్తో వెళ్లాను పెళ్ళికి.

నా సూచన మా ఫ్రెండ్స్ అందరికీ నచ్చింది. 'అయితే ... కొత్త కాపురానికి ఏం వస్తువులు కావల్సి వుంటాయి ?' అని అడిగాడు రాజా.

'ఆఁ...ఏముంటాయి ?... ఒక మంచి నీళ్లకూజా...మగ్గూ, రెండుగాజుగ్లాసులు ...యింతే...' అని అప్పారావు అంటుండ గానే సురేష్ అందుకుని, 'ఆఁ...ఆఁ... షేవింగ్‌సెట్టూ, యాష్ట్రేకూడా కావా లిట కొత్త కాపురానికి !' అంటూ వెగతాళి మొదలెట్టాడు.

'అయితే ఏం కొనేటట్టురా మరి ?'

'ఒరేయ్...యిదుగో మనదా...బ్రహ్మ చారులమతం...అందుకని యింకెవర్నన్నా అడిగి కొనడం వుత్తమం.' అని సూచిం చాడు ఒకడు.

'పోనీ సూర్యాన్నే అడిగితే సరిపోదూ?'

'సర్లే... వాడ్నడిగితే ... హాకీస్టిక్కూ, ఫుట్‌బాలూ, క్రికెట్‌బ్యాట్టూ అంటాడు.'

'నిజమేరా ... యీ గొడవలన్నీ మనకు తెలియదుకానీ ... ఎవర్నన్నా ఆడవాళ్లను అడిగితే బాగుంటుందిరా' అన్నాడు రెడ్డి.

# పెళ్లి ప్రెజెంటేషను

'అయితే అది యింకోళ్ల నెవర్నో అడ గడం అందుకు ?...మన సూర్యం వుడ్‌బీనే అడిగితే సరిపోతుందిగా.' అని సూచిం చాడు శర్మ.

'అది కాదురా...మనకా అమ్మాయితో పరిచయం లేదుగదా ... మనం వెళ్ళి... 'అమ్మాయి నీ పెళ్లికి ప్రెజెంటేషన్ ఏం కావాలో కోరుకో.' అంటే చెప్పుచ్చుకు లాగి కొట్టదురా ?' అనే సందేహం వెలి బుచ్చాడు రవి.

'చావొచ్చి పడిందిరా నాయనా ... ఈ రోజుల్లో పెళ్ళిళ్ళ సమస్యకంటే పెళ్లి ప్రెజెంటేషను ఎంచడం పెద్ద సమస్య అయిపోయిందిరా ... ఒరేయ్ మూర్తీ... కూర్చున్నట్టే కూర్చుని ఎంత పెద్ద సమస్య తెచ్చావురా నెత్తిమీదికి ?' అన్నాడు చౌదరి.

'ఇదుగో మూర్తీ ... అసలీసమస్యను తెచ్చింది నువ్వేకాబట్టి...సూర్యాన్నే అడుగు

## వేసవిలో ఢిల్లీ

రాబోకు తమ్ముడూ వేసవిలో ఢిల్లీ
పొరబాటున వచ్చావో తిరిగి పోవు మళ్లీ
ఇక్కడ ఆదిత్యుడు ఐదుగంటలకే వస్తాడు
పదిగంటలకల్లా నిప్పులు కురిపిస్తాడు
ఎండలోకి వెళ్ళావా కళ్లు బైర్లు కమ్ముతాయి
బస్సుకోసం నిలుచుంటే కాళ్ళు బొబ్బర్లు నవ్వుతాయి

రాబోకు తమ్ముడూ వేసవిలో ఢిల్లీ
పొరబాటున వచ్చావో తిరిగి పోవు మళ్లీ
ఆ అంటే ఊ అంటే నోరు ఎండిపోతుంది
బయట నడిచి పోతుంటే వొళ్ళుమండి పోతుంది

ప్రతి రాత్రీ సాయంత్రం పెనంలాగ కాలుతుంది.
ప్రతిచెట్టూ రాత్రిపూట నిట్టూర్పులు విడుస్తుంది
కావాలన్నా ఎక్కడా కనబడదు మనఇందిరా గాంధీ
వద్దన్నా ఇక్కడ వస్తుంది దుమ్ము నిండిన ఆంధీ

రాబోకు తమ్ముడూ వేసవిలో ఢిల్లీ
పొరబాటున వచ్చావో తిరిగిపోవు మళ్లీ

—సూరపు రజనీకాంత్

తావో...వాడి వుడ్‌బీనే అడుగుతావో, అదంతా మాకు తెలియదు. మనవాళ్ళందరి దగ్గరా 'మనీ' కలెక్ట్ చేసి పెళ్లినాటికి ప్రెజెంటేషన్ను రెడీ చెయ్యడం నీవంతు. ఒరేయ్ నీ రాజా...నువ్వు గులాబీదండలు రెండు...రెండు మల్లెదండలు ... వచ్చిన అతిథులకు పంచడానికి కాంఫర్‌స్టిక్స్... వీటికి ఆర్డరివ్వడం నీవంతు. ఇక పెళ్ల య్యాక...అందులోనూ 'ఎవిడెన్సు'గా ఒకపెద్ద మనిషిని పిలుస్తున్నాడు మన లాడ్జిలో చేస్తే స్థలం చాలదు. కనుక అరేయ్ రవీ, రాజా మీరిద్దరూ ప్రిన్సిపాల్‌గార్ని అడిగి కాలేజి ఆడిటోరియం తీసుకుని ఫేమిలీస్ అని అరేంజి చేయించడం మీ వంతురా... యిక యింతమందిని ఆహ్వానించిన తర్వాత డిన్నర్ యివ్వకపోతే పోనీ కనీసం పార్టీ అన్నా యివ్వకపోతే బావుండదు. కనుక కాలేజి కాంటీన్ వాళ్ళతో మాట్లాడి పార్టీ అరేంజిమెంట్సు రెడ్డీ, చౌదరి చూసుకుంటారు. ఇక నేనూ, శర్మా లక్ష్మీనారాయణగార్ని ఆహ్వానిం చడం అదీ చూసుకుంటాం' అంటూ శాస్త్రి మా అందరికీ డ్యూటీస్ 'ఎస్సైన్' చేశాడు.

ఇన్నాళ్ళకు పెళ్ళి ప్రెజెంటేషన్ సెలక్టుచెయ్యడంలో నేనుకోరిన స్వేచ్ఛ దొరికినందుకు నాకు సంతోషంగావున్నా యీ గడ్డుసమస్యను ఎలా పరిష్కరించాలో మాత్రం బుర్ర బద్దలుకొట్టుకున్నా తోచడంలేదు. చివరికి ధైర్యంచేసి సూర్యం దగ్గర యీ విషయం కదిపి, అలా చేసి నందువల్ల కలిగే లాభాలన్నీ వూదరగొట్టి చివరికెట్లాగైతేనే సువర్చలకు నన్ను పరి చయం చెయ్యడానికి వొప్పించాను. మర్నాడు సాయంత్రం కాలేజి వదలగానే సూర్యం పాకీకి చెక్కెయ్యకుండా పట్టుకుని వాడ్ని తీసుకెళ్లి సువర్చలకు పరిచయం చేయించు కున్నాను.

'సువర్చలా...యిదు మూర్తి...నా ఫ్రెండ్ ...నీతో ఏదో మాట్లాడాలట ... అరేయ్ మాట్లాడరా...నేవెళ్తాను మళ్ళీ గ్రౌండ్‌కు వెళ్ళాలి' అని చెప్పి వెళ్ళిపొయ్యాడు.

వాడు వెళ్ళాక నాకు నోట మాట రాలేదు. దానికి కారణం సువర్చలకాదు. ఆవిడ పక్కనున్న సరోజ. కాలేజిలో నాకు పేరు తెల్సిన ఆడపిల్ల ఒక్కసరోజ మా క్లాస్‌మే.

దానికి కారణం లేకపోలేదు. కాలేజీలోగాని మరే యితర డిబేటింగ్ ఎసోసియేషన్సులో గానీ నాతోబాటు డిబేట్స్‌లో పాల్గొంటుంది. 'స్త్రీలకు వున్నతవిద్య అవసరమా? కాదా! వరకూ అన్ని టాపిక్స్‌మీద నాకు ఎగనెస్తుగా మాట్లాడుతుంది. కాలేజీలో అబ్బాయిలందరకూ ఆమెను చూస్తే భయం. అందుకే అందరూ కలిసి 'ఆడపులి' అని నామకరణం చేశారామెకు.

ప్రస్తుత పరిస్థితుల్లో యీ ఆడపులిని అక్కడ చూడగానే నాకు 'ప్రాణం ఖులుక్ తావుల్ దప్పినవి. నెరవేరక నెరవేరక యిన్నాళ్ళకు నా ఆశలు నెరవేరబోతుంటే యీ అమ్మాయి తారసపడటం దేమిటిరా భగవంతుడా...అనుకున్నాను. పోనీ యివ్వాళ చెప్పకుండా వుందామంటే రేపయినా సువర్చల ఒంటరిగా కనబడుతుందన్న నమ్మకమేమిటి?...అందుకని తప్పనిసరిగా చెప్పాల్సి వచ్చింది.

నా సూచన విని సువర్చల సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ, 'ఉహూఁ...అలాంటివి ఏం వద్దు. అలాంటివి ఏమీసెట్టొద్దు' అన్నది.

నా కసలు 'ఆడవాళ్ళతో మాట్లాడ్డమంటేనే భిడియం. పైగా యిలా మెలికలు తిరిగిపొయ్యే ఆడవాళ్ళతో మాట్లాడ్డమంటే యిక చెప్పనక్కరలేదు.

'కాదండీ...కాదండీ...' అంటూ నసుగుతూ నిలబడ్డాను. ఏం మాట్లాడాలో తెలియక.

'అదేమిటి వర్చలా...వొద్దేమిటి?... వాళ్ళందరూ అంత అభిమానంగా ప్రెజంటేషన్ యిస్తామంటే వొద్దనడమేమిటి?' అంది సరోజ.

నా చెవుల్ని నేను నమ్మలేకపొయ్యాను. ఇది మాట్లాడింది సరోజేనా అనిపించింది. లేకుంటే ఎగతాళిగా అంటోందా?... అని అనుమానం వచ్చి ఆవిడ ముఖంలోకి చూశాను. అహఁ...ఎగతాళి కాదు!... చాలా సిన్సియర్‌గానె అంటోంది పైగా నేను సూర్యంకు నచ్చచెప్పినట్లే. ఆవిడకూడా తన ఫ్రెండ్‌కు నచ్చచెబుతోంది. 'ఇందులో సిగ్గుపడాల్సిందేమీలేదు. విదేశాల్లో అంతా యిలాగే చేస్తారుట.'

నేను 'కలయో వైష్ణవ మాయయో' అంటూ పాడబోయి ఒంటివీదికి తెలివి తెచ్చుకుని, కళ్ళు నులుముకొని చూసేటప్పటికి, 'మా వర్చల ఎప్పుడూ యింతే మూర్తిగారూ...మీకేం ఫర్వాలేదు. నేను లిస్టు రాసిస్తాను తెండి కావల్సిన సామాను.' అని నాకు భరోసాయిచ్చింది. 'బ్రతుకు జీవుడా!' అంటూ బయటపడ్డాను. లాడ్జికి వెళ్ళగానే నా డ్యూటీ ముప్పాతిక మూడుపాళ్లు అయిపోయినట్లే అని గొప్పగా చెప్పుకుంటుంటే, 'అరేయ్ కొయ్యకురా... యిల్లలకంగానే పండగవుతుందా?... సామాన్లలిస్టు అందగానే కొనేసినట్లు చెబుతున్నావే...అసలు యీ వూళ్ళో... పాత్రసామాన్లు స్టీలుసామాన్ల కొట్లు ఎక్కడున్నయ్యో నీకు తెలుసుట్రా?' అని నిగ్గదీశాడు శర్మ.


నిజమే నాకా కొట్లూ తెలియవూ బేరాలూ తెలియవు. ఇక ఏం చెయ్యడానికీ పాలుపోక ఆ సాయంత్రం సరోజగారు సామాను లిస్టు యిచ్చేప్పుడు ధైర్యంచేసి అడిగాను. 'మీకు...మీకూ...అభ్యంతరం లేకపోతే...నాకసలు కొట్లు ఎక్కడున్నయ్యో కూడా తెలియవు. మీరు ఒక్కసారి రాగలిగితే...' చెమటలు పోస్తుంటే అర్థం అయీకాకుండా అడిగాను.

'దాందేముంది!... అలాగే వస్తాను పదండి,' అంటూ బయలుదేరింది. నేను నాదగ్గరున్న డబ్బు మొత్తం ఆవిడ చేతిలో పెట్టేశాను. స్టీలుసామాను కొట్లో జాగ్రత్తగా అన్నీచూసి, ఏరి, గంటసేపు దగ్గరుండి తూచిపించి, సామానంతా పాక్ చేయించింది ఆవిడే. ఆ సామాను చూసేటప్పటికి నేను నీరుకారి పొయ్యాను. సూర్యంకు ప్రెజెంటేషను కొనడానికి మేము తలా పదిరూపాయలు వేసుకున్నాం. ఆ డబ్బుతో చాలా సామాను వస్తుందనుకున్న నాకు ఆ సామాను చూడగానే నిరాశ కలిగింది. కాని ఏం చెయ్యను?... యిది కాక పెళ్ళి ఏర్పాట్లకు మళ్ళీ వేరుగా తలా కొంచెం వేసుకోవల్సి వచ్చింది!

అప్పటికే చీకటిపడింది. పాపం ఆవిడ కాఫీకూడా తీసుకోకుండా కాలేజినుండి యిటే వచ్చేసింది. అందుకే ముఖమంతా పీక్కుపోయి నీరసంగా కనబడుతోంది. అందుకనే సాహసించి, 'మీరు మరేమీ అనుకోనంటే అలా హోటలుకు వెళ్ళి కాఫీతీసుకుని పోదాం.' అన్నాను మెల్లిగా.

తలనొప్పిగా వుందేమో కణతలు నొక్కుకుంటున్న సరోజగారు, 'సరే పదండి.' అంది. ఆతర్వాత ఆవిడ హాస్టలుకు వెళ్ళిపోయింది. నేను లాడ్జికి తిరిగి వస్తుండగా మా క్లాస్‌మెట్ గోపీ కన్పించి, 'ఏం గురో ...నువ్వూ ఆ ఆడపులీ కలిసి కాఫీతాగే దాకా వచ్చిందేమిటి కథ?' అంటూ నిలేశాడు.

నేను మొదట నివ్వెరపొయ్యాను. తర్వాత యిక లాభంలేదని జరిగిందంతా సవిస్తరంగా చెప్పాను. చివరికి. 'బాబ్బాబు ...సూర్యంగాడి పెళ్ళి చాలా రహస్యంగా



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL

35 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్లు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రాం అండ్ కాం ఆసుపత్రి
గౌలిగూడ నియ బస్ డిపో ఎదురుగా,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

మీకు సంతానం లేదా?

ఆపరేషను, యితర వైద్యవిధానముల చికిత్సలచే, నిరాశచెందిన సోదరీమణులు, మా సలహా సంప్రదింపులచే, దేశములో పలుప్రాంతముల స్త్రీలు, సంతానవతులై పంపిన ప్రశంసా పత్రములు అనేకము గలవు. ఉచిత సలహా. వివరములకు:
శ్రీనాగార్జున మూలికా కుటీరం
రైల్వే స్టేషన్‌వద్ద — రామాలయంవీధి,
తెనాలి-2.


# పెళ్లి ప్రెజంటేషను

జరగాలిట్రా...యిది రెండోవాడికి తెలియనీకు..,నీకు పుణ్యముంటుంది.' అని ప్రతిమాలుకున్నాను. వాడు సరేనన్నాడు.

మర్నాడు ప్రొద్దున నాకు బ్యాంకికి వెళ్ళాల్సిన పనివుండి కాలేజీకి వెళ్లలేదు నేను. మధ్యాహ్నం వెళ్ళేసరికి సూర్యం పెళ్ళికి ప్రెజంటేషన్సు కొనమని డబ్బులిచ్చారు. యిదుగోరా.' అంటూ డబ్బులు చేతిలో పెట్టాడు గోపీ.

'ఎవ్వరికీ చెప్పవద్దంటిని కదరా గోపీ,' అన్నాను మదురు కొట్టుకుంటూ.

'నువ్వు నిశ్చింతగావుండు...చూస్తూ చూస్తూ మన సూర్యం పెళ్లి చెడగొడతామా ?... బయటికి పొక్కనివ్వంలే గురూ.' అన్నాడు.

క్లాసంతా తలా ఐదురూపాయలు వేసుకున్నారో ఏమో చాలా మొత్తం వచ్చింది. ఆ 'ఎమౌంటు' చూడగానే చాలా సామాను కొనవచ్చుని హుషారు వచ్చిందిగానీ...మళ్ళీ ఏమి కొనాలన్న సమస్య ఎదురైంది. దాంతో చేసేదేమీలేక, ఏమనుకుంటే అనుకుంటుందని, ఆ సాయంత్రం సరోజగారికి పరిస్థితి అంతా వివరించి మళ్ళీ కాస్త సాయం చెయ్యమని అడిగాను. ఏకళనున్నదో వెంటనే ఒప్పుకుందావిడ. ఇదే విధంగా మర్నాడు ఎలా తెలిసిందో ఏమో సువర్చల క్లాసు అమ్మాయిలకు తెలిసి వాళ్ళూ అలానే డబ్బు తెచ్చి సరోజగారి దగ్గర యిచ్చారు. ఆతర్వాత యీ విషయం కాలేజి మొత్తం పాకిపోయింది. కాలేజీలో ఛాంపియన్ సూర్యంగానీ, గానసరస్వతి సువర్చలగానీ తెలియనివాళ్ళులేరు. పైగా మా లాడ్జిలో అన్నిక్లాసులవాళ్ళూ వుండడంతో అందరూ తలా కొంచెం వేసుకుని మొత్తం మా ఫ్రెండ్సుద్వారా అంతా నాకే పంపించారు. ఆతర్వాత యీ విషయం తెలిసి స్టాఫ్ మెంబర్సు కూడా చాలా సంతోషించి, వాళ్ళూ కొంతడబ్బు పోగుచేసి నాకే యిచ్చారు. ఇలా ప్రతిరోజూ సాయంత్రం ఏదో షాపుకు వెళ్లడం నిత్యకృత్యమైంది మాకు,

ఇక పెళ్లి రెండురోజు లుందనగా... అప్పటికి అన్నీ కొనడం పూర్తయి ఏ బిల్లుకు ఆ బిల్లు అన్నీ జాగ్రత్తగా చూసి సామాను లెక్కపెట్టుకుంటున్నాను' సువర్చలకు కొన్న ప్రెజంటేషన్సు (వాళ్ల ఫ్రెండ్స్ యిచ్చినవి) టీసెట్, టాయ్‌లెట్ బాక్స్, మిల్క్ బాయిలర్, స్టీలులో దీపారాధన కుంది, కుంకమ భరిణె, అగరువత్తుల స్టాండు, పూజాపాత్ర, లక్ష్మీదేవి పటం యివన్నీ సరోజగారి దగ్గర వున్నాయి. పెళ్లిరోజున ఆవిడే తీసుకువచ్చి, కాలేజి అమ్మాయిల తరపున చదివించడానికి నిశ్చయించుకున్నాం. అందుకని వాటి కన్నిటికీ టిక్ పెట్టేశాను. ఆతర్వాత నాదగ్గరవున్న సామానంతా చూసుకున్నాను. సైజులవారీగా ఆరుస్టీలు గిన్నెలు, రెండు కంచాలు, రెండు పళ్ళాలు, రెండుగ్లాసులు, రెండు చిన్నగిన్నెలు, ఒకస్టీలు జగ్గు. ఒక నేతి జారీ, ఆరుచెంచాలు, నాలుగు గరిటెలు, నాలుగు మూతలు, రెండు యిత్తడి గిన్నెలు, ఒక మామూలు బకెట్, ఒక ప్లాస్టిక్ బకెట్, ఒకడేగిశా, ఒకబిందె, ఒక గాద్రేజి 'టేబిల్' రెండు ఫోల్డింగ్ గాద్రేజి ఛేర్స్ ఒక టేబిల్‌లైటు. ఒక అలారం టైంపీసు...ఆఖరికి అల్యూమినియం పోపులపెట్టె, అల్యూమినియం బాణలితోసహా అన్నీ లెక్క చూసుకుని తృప్తిగా నిట్టూర్చాను. ఆ సామానంతా చూసి మా శాస్త్రి చాలా సంతోషించాడు. 'మూర్తీ!... నీ ఆయిడియా బ్రహ్మాండంగా వుంది. నిజంగా నిన్ను ఎప్రిషియేట్ చెయ్యాలోయ్.' అంటూ షేక్ హాండు యిచ్చాడు.

నాకు సరోజగారు జ్ఞాపకం వచ్చింది. అయిడియా నాదే అయినా ఆచరణలో పెట్టడానికి సాయపడి, సామానంతా మంచివి ఏరి, బేరం చేసి పెట్టింది...

'అన్నీ అమర్చావుకానీ... 'ఎన్. ఐ. ఆర్. ఒ. డి. హెచ్' కూడా ఒక పాకెట్‌కొంటే సరిపోయేదిగా.' అన్నాడు నవ్వుతూ సుబ్బారావు.

'ఊరుకోండోయ్. అలాంటిదేమీ పెట్టకండి. అసలేయిది యింటర్‌కాస్ట్ మారేజి. ఏడాది తిరిగేలోగా పండంటి పిల్లాడన్నా పుడితే, పిల్ల తల్లిదండ్రులూ; వాళ్ల తల్లిదండ్రులు దొరికిరాక ఎక్కడికి పోతారు.' అన్నాడు శాస్త్రి.

ఆ మాటకు అందరం నవ్వుకున్నాం. నేను ప్రెజంటేషన్సు అన్నీ ఎత్ర కాడ

తాళ్లో పాక్‌చేస్తుంటే, సహాయంచేస్తూ పక్కన కూర్చున్నాడు సురేష్. అసలు యీ రెండు మూడురోజుల్నుండి, మా లాడ్జికే పెళ్ళికళ వచ్చేసినట్లుంది. ఎక్కడ చూసినా కోలాహలం. అంతా బిజీ బిజీ. ఇన్విటేషను కార్డ్సు అచ్చువేయించి, అవి స్టాఫు మెంబర్సుకు. క్లాసుకు ఒక్కొక్కటిచొప్పున ప్రతిక్లాసుకూ పంచివచ్చిన అప్పారావు, "ఇక నా పని అయిపోయింది గురూ... ఇవి 'పాక్' చెయ్యడానికి నేనుకూడా సాయపడనా?' అంటూ నాదగ్గర కూర్చున్నాడు.

మా పాకింగ్ అయిపోతుండగవచ్చారు రెడ్డి, చౌధరి. 'శాస్త్రీ!...ఒక స్వీటుకూ ఒక హాటుకు ఆర్డరిచ్చాం. కన్సెషన్ రేటుకు యివ్వకపోతే, యిక స్టూడెంట్స్‌ని ఎవర్నీ క్యాంటీన్‌కు రాకుండాచేస్తామని బెదిరించి గంటసేపు గొడవచేస్తే, అప్పటికి ఒప్పుకున్నాడు మన క్యాంటీన్ ఓనరు, మైసూరు పాక్...కాష్యూనట్...కాఫీ ... సరిపోతుందిగా అడ్వాన్సుకూడా యిచ్చేశాం.' అని చెప్పారు. అప్పుడేవచ్చిన రవీ, రాజూ, రంగు కాగితాల కట్టను క్రింద పడేస్తూ, 'శాస్త్రీ!... ప్రిన్సిపాల్‌గారితో మాట్లాడి వచ్చాం. ఆడిటోరియం యిస్తామన్నారు. ఆదివారం పుదయం వెళ్లి ఫ్యాన్స్ చేత కుర్చీలువేయించి, యీ కాగితాలు కట్టేస్తే సరిపోతుంది'. అంటూ రంగు కాగితాలు సైజువారీగా కట్‌చెయ్యడం మొదలు పెట్టారు.

సమయానికివచ్చిన వీర్రాజు, చేతిలో పాకెట్ క్రింద పెడుతూ, 'గురూ!... యివిగో కర్పూరపు కడ్డీలు. రెండువేలు తెచ్చాను. మన కాలేజి గ్రౌండ్స్ పద్దెనిమిది వందలుగదా...స్టాఫ్‌మెంబర్సు అంతా వచ్చినా సరిపోతయి. అన్నట్టు... గులాబీ దండలకుకూడా ఎడ్వాన్సు...' వాడి మాట పూర్తికాకుండానే వూడిపడ్డాడు శర్మ రొప్పుకొంటూ రోజుకుంటూ ...

వచ్చినవాడు తలుపుదగ్గరే కూలబడుతూ, 'కొంప మునిగిందిరా' అన్నాడు. అందరి గుండెలూ ఒక్కక్షణం కొట్టుకోడం మానేశాయి. ఆఖరి సామాను పాక్ చేస్తున్నవాడిని దాన్నలాగే వదిలేసి వాడివేపు గుడ్లప్పగించి చూస్తున్నాను నేను.

'సూర్యం పెండ్లి ఆగిపోయిందిరా.' అన్నాడు యింకా రొప్పుతూనే శర్మ.

'ఆఁ!...నిజమా...' అన్నాం అంతా ఒక్కసారే నిలువుగుడ్లతో వాడివేపు చూస్తూ.

'నిజంరా...నిజం...నేను మతుండే చెబుతున్నాను. ఒరేయ్ నా జుట్టు నేం చెయ్యకండిరా. యిప్పుడిప్పుడే పెరుగుతోంది. వెధవ...ఆ సూర్యంగాడు యిలాంటి వార్తలన్నీ నా చెవినేవేస్తాడు.' అన్నాడు ఏడుపు మొహంతో.


మా నవనాడులూ క్రుంగిపొయ్యాయి. ఎవ్వరికీ నోటమాట పెగలలేదు. చివరికి ఎలాగో పెగుల్చుకుని, 'ఎందుకనిటా?' అనగలిగాను నేను.

'ఎందుకంటే—సువర్చలను వాళ్ళ నాన్నగారు వచ్చి తీసుకెళ్ళి పొయ్యారుట. ఆ ఆ అమ్మాయికి వేరే సంబంధం చూశారట ఆయన.'

నాకు మళ్ళీ గుండెలు వేగంగా కొట్టుకున్నయి. 'ఈ విషయం వాళ్ళ నాన్నగారికి ఎలా తెలిసింది?' అన్నాను ఆరిపోతున్న గొంతుతో...ఒకవేళ నామూలాన్నే తెలియలేదు గదా అన్న బాధ దహించేస్తుంటే.

'వాళ్ళ నాన్నగారు 'పెళ్ళిచూపులకు వస్తున్నారు రమ్మ'నిరాస్తే సువర్చల జవాబివ్వలేదుట. దానితో ఆయన స్వయంగా వచ్చారట తీసుకువెళ్ళడానికి. ఇక విధిలేక యీ విషయం బయట పెట్టేసిందిట ఆ అమ్మాయి. నానా గొడవాచేసి అప్పటికప్పుడు పెట్టె బేడాతో తీసుకెళ్ళిపొయ్యారట మధ్యాహ్నమే. వెళ్ళేటప్పుడు సూర్యంపేర ఒకవుత్తరం వ్రాసి ఆ ఆడపులి దగ్గరిచ్చి వెళ్లిపోయిందిట.' అంటూ సవిస్తరంగా చెప్పాడు శర్మ.

నాకయితే ప్రపంచమంతా గిర్రున తిరుగుతున్నట్లుయింది. ఎదురుగుండా వున్న పాకింగ్స్ నా కళ్లకు కాటేసే తాచుల్లా కన్పిస్తున్నాయి. డబ్బులిచ్చిన వాళ్లందరికీ ఏమని జవాబు చెప్పుకోవాలి' నేను?... ఈ ఆలోచనల్లోపడి మావాళ్లు ఏమంటున్నారో, ఏం చేస్తున్నారో చూసే వోపిక కూడా లేకపోయింది నాకు. ఆరాత్రి మావాళ్ళెవ్వరికీ భోజనాలులేవు. సూర్యం అసలు కన్పించలేదు. మిగతావాళ్ళందరూ ఏం ఆలోచిస్తున్నారో ఏమోకూడా నాకు తెలియదు. నాతల దగ్గరున్న సామాను చూస్తున్నప్పుడల్లా నా గుండెల్లో దేవినట్టువుతోంది. అమ్మ యినపబొచ్చెలు పనికి రావురా.' అనేది స్టీలు సామాను ప్రెజెంట్ చేద్దామంటే...నేను యీ సామాను కొనబట్టేవాళ్ళ పెళ్లి యిలా అయిందేమోనన్న ఒక సందేహం నన్ను పీడిస్తోంది. నాకు నిద్దరావటంలేదు. ఆరోజేకాదు ఆ మర్నాడు కూడా నేను లేవలేదు. కాలేజీలో వాళ్ళందరికీ ఎలా మొహం చూపించాలో తెలియటంలేదు. దానికి తోడు ఆ మర్నాడు మా గుంపు మొత్తంలో ఒకరిద్దరు తప్ప



మరెవ్వరి అలికిడీలేదు. ఆ వున్న వాళ్లి ద్దరూ మొఖాలు వేళ్లాడేసుకుని వాళ్ల పనులు వాళ్లు చూసుకుంటున్నారు. ముఖ్యంగా శాస్త్రి, శర్మ, రెడ్డి, చౌధరి వాళ్లపత్తానేలేదు, గుట్టుగా జరిగిపోవల్సిన దాన్ని 'ఎవిడెన్స్' అంటూ రట్టుచేసింది శాస్త్రేగా. అందుకనే బహుశా మొహం చాటేశాడేమో...పోనీ నేనూ ఎక్కడికన్నా వెళితే ?...కానీ నే వెళ్తే యీ ప్రెజెంటే షన్ను మాటేమిటి ?... వీటి బాధ్యత ఎవరికి అప్పగించాలి ?...పోనీ సరోజగారి దగ్గరకెళ్ళి సలహా అడిగితే ?... కాని ఆవిడ కూడా నేనున్న పరిస్థితిలోనే వుండుం టుంది. నాకేమని సలహా యిస్తుంది !... ఈ తర్జన భర్జనతోనే శనివారం వెళ్లి పోయి ఆదివారం కూడా వచ్చేసింది. గంటలు గడుస్తున్నాయి మధ్యాహ్నం మూడ వుంది. లాడ్జిలో పిట్ట పురుగులేదు... అంతా ఏమైనట్లు ?... పడుకోవి అలో చిస్తున్న వాడినల్లా బయటరిక్షా ఆగిన చప్పుడైతే లేచి యివతల కొచ్చాను మా 'జనం' ఎవరన్నా వొచ్చారేమోనని...కానీ తీరా చూస్తే గుమ్మంలో సరోజగారు నిలబడివుంది !... నాలాగే బాధపడుతోం దేమో ముఖమంతా పీక్కుపోయివుంది. ఎప్పుడూ మంచిమంచి చీరల్లో నీటుగా ముస్తాబయి వుండేమనిషి మామూలు తెల్ల చీరలో వెలాతెలా పోతోంది.

'రండి' అన్నాను చాలా మెల్లిగా కుర్చీ చూపిస్తూ.

# పెళ్లి ప్రెజెంటేషను

'ఏంచేద్దామని నిర్ణయించు కున్నారు ?' తనూ చాలా మెల్లిగానే అడిగింది.

'అదే నేనూ మిమ్మల్ని అడగాలనుకుంటు న్నాను. మీరేం చెయ్యబోతున్నారు ?'

'నేనా...ఆ పాకింగ్స్ తీసుకుని, ఆడిటోరియంకు వెళ్దామనుకుంటున్నాను.'

'వెళ్లి ?'

'వెళ్ళి...ఆ పాకింగ్స్ అక్కడ పెట్టి వచ్చిన వాళ్ళందరకూ యీ కథ చెప్పి, 'ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎదిరించి పెళ్ళాడ గలిగే దమ్ములుంటేనే ప్రేమలో పడండి. లేదా...బుద్ధిగా మీ పెద్దలు చెప్పినట్లు వినండి. అంతేగానీ యిలా మీరు అభాసు పాలయి మమ్మల్ని అభాసు పాలు చెయ్య కండి.' అని చెప్పి, యీ ప్రెజెంటేషన్ను తీసుకెళ్లి వేలం వేసుకుని, వచ్చింది తలా కొంచెం పంచుకోండి ! అని చెబ్దామను కుంటున్నాను. లేకుంటే మనం దొంగల మవుతాము.'

నాకూ అదే మంచిదనిపించింది. 'సరే పదండి.' అని బయలుదేరాను సామాను రిక్షాలో పెట్టుకుని కాలేజిలో అప్పటికే స్టూడెంట్స్ అక్కడక్కడా గుంపులుగా నిల బడి ఏవో గుసగుసలు చెప్పుకుంటున్నారు. మేము వంచిన తల ఎత్తకుండా సరాసరి ఆడిటోరియం ప్రక్కనేవున్న గ్రీన్ రూం లోకి సామాను పట్టించుకొని వెళ్ళి అక్కడే రెండు కుర్చీలు లాక్కొని కూర్చున్నాం.

అనవసరంగా పాపం యీ గొడవలో యీమెనుకూడా లాగానే అని నాలో నేను మధనపడుతున్నాను.

అవతల ఆడిటోరియంలో జనం నిండు తున్న సవ్వడి. గుసగుసలు క్రమంగా పెద్ద వయి యీలలు గొడవగా మారుతున్నది... యివతల మా గుండెలు వేగంగా కొట్టు కుంటున్నాయి. ఎంత ధైర్యంగవున్నా మా ముఖాల్లో కత్తివాటుకు నెత్తురు చుక్క లేదు. ఇంతలో తలుపులదగ్గర చప్పుడయితే తలెత్తి చూశాం.

ఖద్దరు పంచే...వుత్తరీయం. ఆయనే లక్ష్మీనారాయణగారు కాబోలు. చూడ గానే, 'హార్టీ కంగ్రాచ్యులేషన్సు' ... అని ప్రవేశించబోతుండగా ఎక్కడినుండివచ్చారో మా రవీ, రాజూవచ్చి, 'మాష్టారూ!... ఒక్క మాటు యిలారండి...' అంటూ తీసుకెళ్ళి పొయ్యారు. మేమిద్దరం ఒకరిముఖాలొకరు చూసుకుని చిన్నగా నిట్టూర్చుకున్నాం.

ఇంతలో బిలబిల్లాడుతూ వచ్చారు శాస్త్రీ, శర్మ, రెడ్డి, చౌధరి వస్తూనే శాస్త్రి నా చేతులు రెండూ పట్టుకుని 'మీరు మా పరువు కాపాడాల్రా ?...' అన్నాడు ... అతడేమంటున్నాడో నా కర్థం కాలేదు. 'మేము మీ పరువు కాపాడ్డ మేమిటి?' అన్నాను ఆశ్చర్యంగా.

'అవున్రా తప్పదు...అందరూ అందరూ వచ్చారు, లక్ష్మీనారాయణగారూ, ప్రిన్సిపాల్ గారూ. యీ స్టూడెంట్సు వీళ్ళందరి ముందు మేము తలెత్తుకు తిరగాలంటే మవ్వూ సరోజా పెళ్ళిచేసుకోవాలి.'

అనుకోని యీ హఠాత్పరిణామానికి నేను షాక్ తిన్నట్లయి అయోమయంగా చూస్తున్నాను. అవతల హాల్లో యీలలు, పెళ్లికూతలు, అరుపులు వినిపిస్తున్నాయి...ఇంతలో మైకులో ఎవరిదో కంఠం... 'సభికులు క్షమించాలి ... యింక కొద్ది నిముషాల్లో అనుకున్న ప్రకారం కార్య క్రమం కానున్నది ... అయితే కొన్ని అని వార్య కారణాలవల్ల వధూవరులు మారారు ...ఇప్పుడు వధువు కుమారి సరోజాదేవి .. వరుడు శ్రీమూర్తి...వీళ్ళను కూడా వివాహ పరిచయం చెయ్యడం హాస్యాస్పదంగానే వుంటుంది...వీరిద్దరూ మీకు పరిచితులే... వక్తృత్వపోటీల్లో ప్రధమ ద్వితీయ బహు మతుల్ని అందుకుంటుండే వీరు దంపతులు



కాబోవడం మనందరికీ ముదావహమైన విషయం...'

అవతల హాల్లో రెండువేలమంది చప్పట్లు ...నాకు ముచ్చెమటలు పోస్తున్నాయి... ఏమీ తేల్చుకోలేని స్థితి...ఇటు అవుననడానికిగానీ, అటు కాదనడానికిగానీ వీల్లేని పరిస్థితి ...

'త్వరగా లేవాలి మూర్తీ!... నువ్వు కాదనవన్న భరోసాతో అవతల ఎనౌన్స్‌మెంటుకూడా చేసేశారు... నీకేం భయం లేదు...మీ వాళ్ళనూ, వాళ్ళ వాళ్ళనూ సంప్రదించేవచ్చాం ... అరుగో వాళ్ళు కూడా వచ్చేస్తున్నారు...' శాస్త్రి అంటుండగానే మా నాన్నగారూ, ఆయనతోబాటు మరో ఆయనా లోపలికి ప్రవేశించారు. నా అనిశ్చిత పరిస్థితిలో ఆయన్ని చూసి లేవాలని కూడా అనిపించలేదు.


ఆయన వస్తూనే, 'ఏమ్రా ఏమంటున్నాడు మావాడు?... ఏరా మూర్తీ!... ఏమిటి అభ్యంతరం...అమ్మాయి లక్షణంగా వుంది...వీళ్ళుకూడా మనకు కావల్సిన వాళ్ళు...ఇక నీ ఆజన్మ బ్రహ్మచర్యమంటావా?...అదేదో వచ్చే జన్మలో నెరవేర్చుకుందువుగానీ... యిప్పుడే మీ అమ్మ ముద్దూ మీ ఫ్రెండ్స్ ముచ్చటా తీర్చెయి.' ఆయన సహజ హాస్యధోరణిలో చెప్పుకుపోతున్నారు.

అప్పటికీ నేనింకా అయోమయంలోంచి తేరుకోలేదు. ఏమీతోచక.

'ఆవిడను కూడా అడగండి.' అన్నాను.

'ఏమమ్మా చెల్లెమ్మా?...' అన్నాడు శాస్త్రి చొరవగా...అప్పటికే వాళ్ళ నాన్నగారు వెళ్ళి ఏదో చెబుతున్నారు తనతో... అంతా విని నెమ్మదిగా, 'మీ యిష్టం.' అంది తలవంచుకుని ... ఆ చూపూ, ఆ సిగ్గూ భావం తెల్సిన శాస్త్రి, 'మంచిది శుభం...రండి.. రండి...' అంటూ మమ్మల్నిద్దర్నీ లాక్కెళ్ళి స్టేజిమీద కూర్చోపెట్టారు. ఆ సంభ్రమంలోంచి నేను తేరుకుని జరుగుతున్నది గ్రహించేసరికి మా యిద్దరి మెడల్లో గులాబీదండలు బరువుగా, యికముందు మోయ్యాల్సిన సంసార భారాన్ని గుర్తు చేస్తున్నాయి. అందరూ చదివిస్తున్న బహుమతుల పాకెట్లు కుప్పగా పక్కన పడుతున్నాయి. ఎప్పుడు వచ్చాడో సూర్యం చేతిలో ట్రాన్సి

పిల్లలు-ఆరోగ్యము



# తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి గర్భవతిగా ఉన్నప్పటినుంచే తగిన జాగ్రత్తలని తీసుకోడం, వైద్య సహాయాన్ని పొందటం ఎంతైనా అవసరం.

గర్భిణిగా ఉన్న స్త్రీకి ప్రతినెలరోజులకొకసారి మూత్ర పరీక్ష, రక్తపుపోటు, రక్త పరీక్షలు చేయించాలి. కనీసం రెండు నెలలకి ఒకసారైనా నిపుణులైన డాక్టర్ల వద్దకి తీసుకొని వెళ్ళి పరీక్ష చేయించాలి. అలా పరీక్ష చేయించడం వల్ల ప్రసవ సమయంలో సంభవించగల ప్రమాదాలని నివారించవచ్చు.

ప్రసవానికి ముందు నెలలలో గర్భిణి స్త్రీకి మంచి ఆహారం యివ్వాలి. కాల్షియం, ఇనుము, విటమినులు ఎక్కువగా ఉన్న పదార్థాలని బాగా యివ్వాలి. ఆకుకూరలు, పాలు, పళ్ళు ఎంత ఎక్కువగా పెడితే అంతమంచిది.

గర్భవతికి తగిన వ్యాయామం అవసరం. మామూలుగా యింటి పనులు చేసుకోవచ్చు.

కడుపుతో ఉన్నప్పుడు ముఖ్యంగా మలబద్ధం రాకుండా జాగ్రత్త పడాలి. దాని వల్ల నడుమునెప్పి, కాళ్ళనెప్పులు ఎక్కువ అవుతాయి. ఆకుకూరలు, ఎక్కువగా పెట్టడం, పాలు ఎక్కువగా యివ్వడంవల్ల మలబద్ధం రాకుండా చూడవచ్చు.

'ఇనుము, విటమినులు ఉన్న మందులని గర్భవతులకి వాడవచ్చు. మందులు వాడటం వల్ల పుట్టబోయే బిడ్డ గర్భంలోనే బాగా పెరగటం వల్ల ప్రసవం కష్టం అవుతుందని చాలామంది అనుకుంటారు. కానీ అది చాలా పొరపాటు.

ప్రసవించే రోజులు దగ్గర పడినప్పుడు ఆసుపత్రులలోగానీ, మంచి సదుపాయాలు, సౌకర్యాలు ఉన్న నర్సింగ్‌హోమ్‌లలో కానీ చేర్పించే ఏర్పాట్లు చేయాలి. అటువంటి సౌకర్యాలు, అవకాశాలు లేనప్పుడైతే కనీసం బాగా అనుభవం కల మంత్రసానినైనా నియమించాలి.

ఆసుపత్రులలో అయితే ప్రసవ సమయంలో ఏదైనా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడితే నిపుణులైన డాక్టర్ల సహాయం వెంటనే లభిస్తుంది. మంత్రసానులకైనా ఏదైనా సందేహం కలిగితే వెంటనే పెద్ద ఆసుపత్రికి తీసుకు వెళ్ళే ఏర్పాట్లు సిద్ధంగా ఉండేలా చూడాలి.

ప్రసవ సమయంలో లేక ఆ తర్వాత రక్తస్రావం ఎక్కువగా ఉంటే తక్షణ వైద్య సహాయం పొందాలి. ప్రసవించిన అనంతరం పది రోజులపాటు నిపుణులైన వైద్యుల చేత పరీక్ష చేయిస్తూ ఉండాలి. ఈ పది రోజులలో తల్లి శరీర ఉష్ణోగ్రత సరిగా ఉందా అన్న విషయాన్ని, గర్భాశయం తిరిగి మామూలు స్థితికి వచ్చిందా అన్న విషయాన్ని ముఖ్యంగా గమనించాలి. ప్రసవానంతరం పది రోజులలో రక్తస్రావం ఎక్కువగా ఉన్నా, జ్వరం వస్తున్నా, స్రావం దుర్వాసన వేస్తున్నా వెంటనే వైద్యులసలహా, సహాయాలని పొందాలి.

# అహంభావము-అహంకారము



బులుసు వేంకటరమణయ్య. ధర్మపథం

అహంభావమన్నా, అహంకారమన్నా గర్వాన్నే తెలియజేస్తాయి. ఆ రెండిటికీ భేదం వున్నట్లు కానరాదు. కాని అహంభావమంటే గర్వమనీ, అహంకారమంటే ఎక్కువైన కోపమనీ లోకంలో వాడుకలో ఉన్నది.

వాస్తవానికి ఇవి మనుష్యునిలో ఉన్న అహాన్నే తెలియజేస్తాయి.

ఈ రెండింటికీ భేదం లేనట్లు కనబడినా, సూక్ష్మంగా చూస్తే తేడా కానవస్తుంది.

మానవుడై పుట్టినందుకు జీవి ఊరికే కూర్చోలేడు. మంచిది కాని, చెడ్డది కాని— ఏదో ఒక పనిని చేస్తూనే ఉండడం మానవుని స్వభావం. మానవుని దృష్టిలో తాను చేసిన పనులన్నీ సబబైనవిగానే తోస్తాయి. తన కృత్యాలలో చెడ్డ అనేది ఉండదనే అతని అభిప్రాయం; అతడు చేసే పనులలో తన మేలుకోసం చేసేవి ఎక్కువగానూ, ఇతరుల కోసం చేసేవి తక్కువగానూ ఉంటాయి. ఇది మానవుల సహజస్వభావం.

అయితే— మానవుడు తన పనిని నెరవేర్చుకోడానికి ప్రయత్నించేటప్పుడు... ఇతరుల పనులకు— తనతో పోటీపడేవారి పనులకు అడ్డుతగలడం అనివార్యమవుతుంది. దానివల్ల పాపం సంభవిస్తుంది. అందువల్ల స్వార్థంకోసం చేసే పనిలో తప్పక చెడుగు ఉంటుంది. పరార్థంకోసం చేసే పనులవల్ల పుణ్యం లభిస్తుంది. ఈ పాపపుణ్యాల సంగతి ఆ పనులుచేసేవారికి తెలియకపోతే తెలియకపోవచ్చునుగాని ఇతరులకు మాత్రం తప్పకుండా తెలుస్తుంది.

ఈ స్వార్థపరార్థాలనుబట్టే అహంభావ, అహంకారాలకు భేదాన్ని గ్రహించవచ్చును.

'నేను' అనే భావం స్వార్థపరత్వంమీద ఆధారపడకుండా నిస్స్వార్థతపయినే ఆధారపడి ఉన్నప్పుడు కలిగేది. స్వార్థపరులు కాని వారు మంచి అనుభూతులను పొంది, ఆధ్యాత్మిక పద్ధతిని అనుసరించగలుగుతారు.

అహంకారమనేది స్వార్థపరత్వం పైని ఆధారపడి ఉంటుంది. అది మానవులను స్వకార్యములను నెరవేర్చుకొనడం కోసమే ప్రేరేపిస్తూ ఉంటుంది.

స్వార్థం కంటె పరార్థం ఉత్తమమైనదని అందరికీ తెలుసును. అందువల్ల అహంకారంకంటే అహంభావం మేలైనది. మానవుడు తరించడానికి ఈ రెండిటినీ దాటే పరిస్థితి ఏర్పడాలి. ఆ స్థితి కలగడానికి నిస్స్వార్థ పద్ధతిని అవలంబించడం ఉచితం. పరులకోసమయి కొంతవరకయినా పాటుపడేవారికి మేలు కలుగక తప్పదు. ●

## పెళ్లి ప్రెజెంటేషను

ష్టరుతో స్టేజిమీదకు వచ్చి షేక్‌హాండ్ ఇస్తూ, 'మూర్తీ!...అన్నీ కొన్నావు గానీ...ఇదొక్కటీ మర్చిపోయ్యావోయ్.' అంటూ బహూకరించాడు. వాడి స్పోర్టివ్ స్పిరిట్‌ని ఎలా అభినందించాలో తెలియలేదు నాకు.

ఇంతలో సరోజా వాళ్ళ నాన్నగారు లేచి, ఒక ప్లాను ప్రకారం స్నేహితులంతా ఇలా వుపయోగపడే 'బహుమతులివ్వడం చూస్తుంటే నాక్కూడా అమ్మాయికి అబ్బాయికి బహుమతులివ్వాలనిపిస్తోంది ...మా అమ్మాయి కట్నానికి, పెళ్లి ఖర్చులకుగాను పాతికవేలు బ్యాంకిలో వేశాను నేను. కట్నం తీసుకునేవాడ్ని పెళ్ళిచేసుకోనన్న మా అమ్మాయి పట్టుదలతో యిన్నాళ్ళూ ఏమీ చెయ్యలేక పోయాను. ఆడపిల్లకని తీసివుంచిన సొమ్ము ముట్టుకోడం భావ్యంకాదు...అందుకని అందులో యిరవైవేల రూపాయల చెక్కు యిస్తున్నాను. దానితో ఒక చిన్నయిల్లు అమ్మాయికి బహుమతి. ఇక చెప్పులరిగి పోయ్యేలా తిరక్కుండానే దొరికిన అల్లుడికి అడగకుండానే ఒక అయిదువేల రూపాయల చెక్కు యిస్తున్నాను. దానితో ఒక మోటారుసైకిలు బహుమతి.' అంటూ యిద్దరికీ చెక్కులు చేతిలో పెట్టాడు.

వెంటనే మా నాన్నగారు లేచి, 'ఈ క్రొత్త పద్ధతి చాలా బాగుంది...నా ఆశీర్వచనాలతో మా మూర్తికి, యీ వూర్లో పొగాకు కంపెనీలో కొత్తగా కొన్న షేర్లు యిచ్చేస్తున్నాను. ఈ సంవత్సరం బి. కాం. పూర్తి కాగానే ఆ కంపెనీ చూసుకుంటూంటాడు. ఇక మా మోడర్న్ కోడలుకి నేను పలకసర్లు మురుగుల జత బహుమతిగా యిస్తే విస్సిరి కొడుతుంది కనుక...ఆఅమ్మాయి యిదుగో...రెండువేల రూపాయలకు చెక్కు...దీనితో ఫ్రిజ్ కొనుక్కుంటావో, గాస్‌స్టవ్, కొనుక్కుంటావో, గార్డెజిబీరువానే కొనుక్కుంటావో ...నీయిష్టం.' అన్నారు.

ఇదంతా చూడగా చూడగా ఈ రెండు రోజుల్నుండి మాయమైన శాస్త్రి వాళ్ళూ చేసిన గూడుపుఠాణీలా అన్పించింది నాకు... ఆ వెంటనే సరోజ యీ పెళ్ళికి మనస్ఫూర్తిగా ఒప్పుకుందా లేదా అన్న సందేహం వచ్చింది ... అవతల లక్ష్మీనారాయణగారు ఏదో వుపన్యాసం యిస్తున్నారు. నేను నెమ్మదిగా ఓరకంట సరోజ వైపు చూశాను. అంతదాకా నావైపే చూస్తున్నదేమో ఒక్కసారి తలవంచుకుంది. ఆ పెద్ద పెద్ద కళ్ళల్లోని మెరుపు, ఆ నున్నని బుగ్గల్లో పూసిన సిగ్గుల గులాబీలు చూశాక, ఈ ప్రెజంటేషన్సు అన్నింటిలోకి అనుకోకుండా లభించిన అమూల్యమైన బహుమతి ఏదో అప్పుడర్థమైంది నాకు!... ●